# యేసు మరణము జయించి లేచెన? కార్యక్రమము 4

ఈరోజు ఒక ప్రత్యేక చర్చకు మిమ్ముంను ఆహ్వానిస్తున్నాను ఇక్కడ మన మధ్యలో ప్రపంచ ప్రఖ్యాత తాత్విక నాస్థికుడైన డా. ఆంటోని ఫ్లూ, ఈయన మునుపు ఆక్సఫర్డ్ విశ్వవిద్యాలయపు అధ్యాపకుడు, మరియు మరొకరు క్రైస్తవ తాత్వికుడు మరియు చరిత్రకారుడైన డా. గేరి హబర్మాస్, ప్రస్తుతము లిబర్టీ విశ్వవిద్యాలయములో తాత్విక  భాగమునకు అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. నేటి వారి చర్చనియాంశము యేసు మరణమును జయించి లేచినాడా?

లేదు. నేనిక్కడ చెప్పాలనుకున్న దేమంటే పౌలు నిజముగా దేనిని చూచాడు. పునరుత్థానుడైన క్రీస్తును చూచానని అతడు దేనిని చూసి అనుకున్నాడు. కాని అతనికి కనిపించి అతని తోటివారికి కనబడనటువంటి విధముగా పునరుత్థానుడైన క్రీస్తు కనిపించాడాలా లేక మరేదైనా జరిగిందా.

ప్రతి విమర్శకులను శిష్యులు పునరుత్థానుడైన యేసును చూసినట్లుగా భావించుకున్నారని అంటున్నారు. కనుకఇక్కడి సమస్యేమంటే. పునరుత్థానుడైన యేసునే చూచామని శిష్యులు భావిస్తున్నారు, కనుక ఇక్కడ భ్రాంతి ఉండే అవకాశము లేదు, ఇక మనకు తెలిసినంత వరకు మరొకటేదీ ఉండే అవకాశము లేదు. మనకు తెలిసినతవరకు ఇది ఒక అద్భుత సన్నివేశము.

దీనికి ఏపేరు పట్టుట సరైనదో నాకు తెలియడములేదు. నాకేమి కఠినముగా అనిపిస్తుందంటే వారికి కనిపించినట్లుగా చెబుతున్నది భ్రాంతి చేతనా లేక మరేదైనా, లేక మీరు దానిని భ్రాంతి అని లేక దర్శనమని లేక మరేదైనా అని చెప్పగలరా.

పౌలు దీనిని భ్రాంతి కాదు అని స్పష్టము చేస్తున్నాడు.

అది అతనితో నున్న వారికి కనిపించక పోతే అప్పుడది భౌతికమైన శరీరము అయుండక పోవచ్చును.

ఇది అతనితో నున్న వారికి కనిపించలేదని ఎవరన్నారు.

క్రైస్తవ విశ్వాసము క్రీస్తు పునరుత్థానము పైననే ఆధారాపడి అయితే నిలుస్తుంది లేక పడిపోతుంది. క్రీస్తు మృతులలోనుండి లేచినట్లైతే అప్పుడు క్రైస్తవ విశ్వాసము సత్యము. లేకున్నట్లైతే క్రైస్తవ విశ్వాసము అబద్ధము. అపోస్తలుడైన పౌలు కూడా చెబుతున్నాడు, "క్రీస్తు లేపబడియుండనియెడల మేము చేయు ప్రకటన వ్యర్థమే, మీ విశ్వాసమును వ్యర్థమే. మీరింకను మీ పాపములలోనే యున్నారు." ద జాన్ ఆంకర్ బర్గ్ షోలోని ఈ ప్రత్యేక చర్చకు మిమ్మును ఆహ్వానిస్తున్నాము.

****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఇక్కడ మనము ఇద్దరు ప్రపంచ ప్రఖ్యాత తత్వ వేత్తలతో మాట్లాడుతున్నాము మరియు తత్వ శాత్రములో పట్టా పుచ్చుకున్న వారందరికీ వీరు తెలుసనుకుంటాను డా. ఆంటోని ఫ్లూ, ఈయన ప్రపంచములోనే తత్వ వేత్తలలో నాస్థికుడుగా యున్నాడు. మరొకరు డా. గేరి హెబెర్మాస్, ప్రముఖ క్రైస్తవ తత్వ వేత్త మరియు చరిత్రకారుడు, యేసు క్రీస్తు పునరుతానమును గురించిన రుజువులను వివరించుటలో దిట్టగా అందరిచేత ప్రశంసించబడినవాడు.

మనము చర్చిస్తున్న ప్రశ్న: యేసు మరణమును జయించి లేచినాడా? మరియు దానికి సాక్ష్యములేమిటి? వాటికి రుజువులేమైనా కలవా? మరియు ప్రాయులారా, వాటిలోని ఒక ముఖ్యమైన విషయము, మనము మాట్లాడుకోవలసిన మరొక విషయము పౌలుగా పిలువబడుతూ క్రైస్తవులను హింసించుచున్న వాడైనా ఇతనిని మార్చగలిగినదేమిటి. ఆయినా విశ్వసించగల మనస్సుకలవాడు కాదు; విశ్వసించాలనుకోలేదు, వారు చెప్పేవి పూర్తిగా ధర్మశాస్త్ర వ్యతిరేక మనుకున్నాడు. కాని అకస్మాత్తుగా, ఆయన క్రైస్తవ విశ్వాసమును ప్రచురము చేసే గొప్ప సువార్తికుడుగా మారిపోయినాడు. ఇప్పుడు ఏదో కశ్చితముగా జరిగింది. టోనీ, నాకు జవాబియ్యండి. పౌలుకు ఏమి జరిగిందని మీ ఉద్దేశము?

**డా. ఆంటోని ఫ్లూ:** మంచిది, ఆ సందర్భాన్ని గమనిస్తే ఆయన తన తోటివారితో వెళుతున్నాడు, వారే మార్గ్య మధ్యలో అతడు అనుకోనని రీతిగా చూపు కోల్పోయినప్పుడు అతనిని దమస్కునకు తాసుకుని వెళుతున్నారు. మరియు ఆతని ఆలోచన ప్రకారము ఆయన పునరుత్థానుడైన యేసును, క్రీస్తును, మెసయ్యను, ఆయన చూచియున్నాడు మరియు మెసయ్య ఆయనతో మాట్లాడాడని అనుకుంటున్నాడు. కాని ఆయన తోటివారికి, చివరికి, అనేకులు వినియున్నారు.... కొందరు వారందరూ విన్నారంటారు మరికొందరు వారిలో కొందరు విన్నారంటారు. కాని కశ్చితముగా మిగిలిన వారందరూ మీరు చెబుతున్నట్లుగా ఏవిధమైన ఆకారాన్ని లేక సాధారణమైన లేక అసాధారణమైన మానవ రూపాన్ని చూసియుండర నుకుంటున్నాను.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది. అయితే గేరి, మీరు ఇక్కడి ప్రియులకు ఏమి చెబుతారు?

**డా. గేరి హెబెర్మాస్:** మంచిది, మరలా, పౌలు చెప్పేది నిజమే అయితే ముఖ్యమైన సమస్యేమిటంటే. ఈ సమాచారంలోని ముఖ్యమైన విషయమును అనేక సందర్భములలో పౌలు మాటలలోనే వింటాము - 1 కొరింథీ 9:1, 1 కొరింథీ 15:8, గలతీయులకు 1- తాను యేసును చూచాను అంటున్నాడు. కాని కెంట్ సిద్ధాంతమును అతడు పాటిస్తున్నాడనుకొను, మారుమనస్సు భ్రమ కలగలేదనుకుంటాను, ఎందుకంటే నేను చెప్పినట్లుగా, మారుమనస్సు భ్రమలో భ్రాంతికి చూటులేదు. కనుక అయితే పౌలు మారుమనస్సు భ్రమ కలిగియుండాలి లేక రెండవది, శ్రావణ భ్రాంతి కలిగియుండాలి ఎందుకంటే తానొక స్వరము వున్నట్లుగా చెబుతున్నాడు; మూడు, దృశ్య భ్రాంతి; నాలుగు, తరువాత మెస్సయ్య సంక్లిష్టత- చెప్పడానికి, అత్యద్భుతమైన దృశ్యము, ఎందుకంటే దేవుడు తనతో మాట్లాడినట్లుగా మరియు ప్రపంచానికి అందించమని ఒక వార్తను అప్పగించినట్లుగా విశ్వసిస్తున్నాడు; ఇక ఐదవది, తాను మారాలనే ఆలోచన కలిగియుంట్లుగా కాని లేక ఎందుకు మారాలను కున్నాడనే విషయాలు కాని పౌలు యొక్క మాటలలో ఎక్కడా మనకు కనిపించవు.

ఇది నాకెలా అనిపించిందంటే, మనకు నాలుగురకముల మానసిక సమస్యలు ఎదురౌతున్నవి మరియు తర్వాత పౌలు వ్రాతలలోనుండి బైబిలు పరమైన సమస్య ఒకటి. కెంట్ గారి మారుమనస్సు భ్రమను ఎలా మార్చగలరా అని ఆలోచిస్తున్నాను- మీ సిద్ధాంతము- మీరడిలా మార్చగలరు లేక కూర్చ గలరు, అదెలా ఉందంటే ఒక మారుమనస్సు భ్రమతో కలిసిన దృశ్య భ్రాంతితో కూడిన శ్రావణ భ్రాంతితోకూడిన దృశ్యరూపకముగా మెస్సయ్య దివ్య రొప్పమును చూచాననే మనోగతము. అయితే ఇవన్నియూ ఒకే క్షణములో జరిగినవి.

**డా. ఆంటోని ఫ్లూ:** అన్ని సందర్భములలో నేను ప్రకృతి సంబంధమైన లేక మరేరకమైన వివరణ ఇచ్చుటకు నేను ప్రయత్నించుటలేదు. ఇక్కడ జరుగుతున్న వివాదాపాస్పద నియమములేమిటో నేను తెలుసుకోవా లనుకుంటున్నాను.....

**డా. గేరి హెబెర్మాస్:** కాని అది ప్రాకృతిక సిద్ధాంతమే.

**డా. ఆంటోని ఫ్లూ:** మంచిది, ఇది ఆలోచించ దగినది. దీనిలో కొంత తప్పుకూడా ఉండవచ్చు. మారుమనస్సు భ్రమను గురించి పూర్తిగా వివరించగలిగిన మానసిక వైద్యుడిని కాదని చెబుతున్నాను. నేను విలియం జామ్స్ ఇలా కొందరి రచనలు చదివాను.

**డా. గేరి హెబెర్మాస్:** ఇది కెంట్ గారి రెండు ముఖ్యవిషయాలలో ఒకటి... దీనికి అనుకరణ ఉన్నదా తెలియదు. ఆయనకు మారుమనస్సు భ్రమ కలిగినప్పటికినీ, వాటి తర్వాత అతడు చూచుట, వినుట మరియు దేవుడు ప్రకటించుటకు తనకు ఒక వార్త ఇచ్చినట్లుగా భావించుట జరుగదు.

**డా. ఆంటోని ఫ్లూ:** ఓహ్, లేదు. సరే. మారుమస్సు భ్రమ దీనిని వివరించలేదని చెప్పడానికి గల కారణము లేవనగా. దీనిని గురించి ప్రత్యేకముగా నేను బాధపడుట లేదు. నా ఉద్దేశము, నేను దీనిని కెంట్ దగ్గర చదివాను...

**డా. గేరి హెబెర్మాస్:** మీరు దానిని విడిచిపెట్టుట లేదు.

**డా. ఆంటోని ఫ్లూ:** లేదు. నేనిక్కడ చెప్పాలనుకున్నది పౌలు అప్పుడు నిజముగా చూసినదేమిటి. ఆయన పునరుత్తానుడైన క్రీస్తును చూచినట్లుగా అనుకుంటున్నాడు. కాని పౌలు జీవితము పూర్తిగా మారిపోయేంతటి అనుభవము తనకు మాత్రమే కనిపించి తన తోటి వారికి కనిపించనటువంటి పునరుతానుడైన క్రీస్తు రూపము కాక మరేమయి యుండవచ్చు.

**డా. గేరి హెబెర్మాస్:** మీరు వాక్య భాగాన్ని చూస్తే అపోస్తులుల కార్యములు 9: 22 మరియు 26. వారు గొప్ప వెలుగును చూచారు. ఆయన తోటివారు వెలుగును కశ్చితముగా చూచారు. వారందరు క్రిందకు పడి మోకరించారు. వారు స్వరాన్ని విన్నారు కాని ఆ స్వరమేమి చెబుతున్నాదో వారికి అర్ధము కాలేదు. నేను మిగిలిన వారు ఊరకనే అక్కడ నిల్చుని దేనిని చూడలేదనే విషయములో నేను మీతో ఏకీభవించుట లేదని ప్రజలు అర్ధము చేసుకోవాలి. వారు వెలుగును చూచారు, వారు స్వరము విన్నారు మరియు వారందరూ నేలపైన పడ్డారు. కనుక కనుక వారందరికీ తప్పకుండా ఒక రూపము కనిపించింది, సరే, దాని, వలన మరొక, సమస్య మారుమనస్సు భ్రమకు తోడవుతుంది. ఎందుకంటే పౌలుకు మారుమనస్సు భ్రమ కలిగియుంటే, అతని తోటిపేనారు ఎందుకు నేలపైన పడి, ఒక వెలుగును చూచి, స్వరమును వినడము జరుగుతుంది?

**డా. ఆంటోని ఫ్లూ:** సరే. సరే. సరే. నేను వానసిక వైద్యుడనని చెప్పడములేదు. సరే, మారుమనస్సు భ్రమ సరిపోవడము లేదు. కాని మీ జీవితమును మార్చడానికి ఏదైనా ముఖ్యమైనది జరగాలంటే,....

**డా. గేరి హెబెర్మాస్:** అది నిజమే.

**డా. ఆంటోని ఫ్లూ:** ఇది తప్పక పూర్తిగా అంగీకరించబడుతుంది. ఇది కశ్చితముగా ముఖ్యమైనది. ఎందుకంటే అక్కడ తెలివిజను కెమారాలు ఉంది జరుగుతున్నవాటిని చిత్రీకరించి యుంటేనే కాని, దేవుడు పౌలుతో మాట్లాడాటానికి ప్రయత్నిచాడని, మీకు తెలుసా, మనకున్న కారణములతో నమ్ముట తప్ప మనదగ్గర మరొక కారణమేదీ లేదనుకుంటాను.

**డా. గేరి హెబెర్మాస్:** మనదగ్గర ఫిలిప్పీ 3 ఉంది: పౌలు తాను చూచినది భౌతిక శరీరమని చెప్పడానికి ఉపయోగించిన మూడు విషయాలు ఫిలిప్పీ 3 అధ్యాయములో మనకు కనబడుతున్నవి.

**డా. ఆంటోని ఫ్లూ:** అవును. సరే. అతడలా అనుకున్నాడు, కాని...

**డా. గేరి హెబెర్మాస్:** అది నిజమే.

**డా. ఆంటోని ఫ్లూ:** కాని ఇదొక్కటే తాను నిర్ణయము తీసుకొనులాగున చేసినదాని అను అతడు భావించుకోవడము లేదనేది దీనిలోని సత్యము.

**డా. గేరి హెబెర్మాస్:** అవును. కాని నా ఉద్దేశము, మీరు పౌలు ఒక ఆత్మను లేక యేసు ఆత్మ వంటి రూపమును చూచాడని మీరంటే, పౌలు కశ్చితముగా తనకు కనిపించింది భౌతిక శరీరమని చెబుతున్నాడు. కనుక అతడు భౌతిక శరీరమును చూచినట్లుగానే అనుకున్నాడు, మరియు అపోస్తులుల కార్యములలోని విషయాన్ని

గమనిస్తే, అక్కడ అతనితో నున్న ముగ్గురు వెలుగును చూచినట్లుగా, స్వరమును వున్నట్లుగా వ్రాయబడింది. మరియు మారుమనస్సు భ్రమ కాదు. కనుక మారుమనస్సు భ్రమను విడిచిపెట్టేస్తున్నారా?

**డా. ఆంటోని ఫ్లూ:** నేనది పట్టించుకోను. నేను విడిచిపెట్టడానికి చాలా సంతోషిస్తున్నాను. నేను కూడా పూర్తిగా దేనిని విశ్వసించుట లేదు. నేను చెప్పదలచిన విషయమేమంటే, అక్కడ చూడదగినదంటూ ఏదీ లేదు. దీనినతడు ఎలా చెప్పగలిగాడు, మీకు తెలుసా, ఇది మానసిక వైద్యులు చేయవలసిన పని, సంతోషకరముగా నేను వారిలో ఒకడిని కాను.

**డా. గేరి హెబెర్మాస్:** ఇది మారుమనస్సు భ్రమ కాకున్నట్లైతే, నేనా ప్రశ్నను తిరిగి మీవైపుకు త్రిప్పి అడుగుతాను. అది మారుమనస్సు భ్రమ కాకున్నట్లైయితే, ఆయన యేసును చూడకుంటే, మరియు అప్పుడు అతడు అతనితో ఉన్నవారు చూసింది ఎవరిని? వారందరూ ఒకేసారి ఎందుకు క్రింద పడిపోయారు? దమస్కు మార్గములో మరి జరిగినదేమిటి? అది భ్రాంతి కానట్లయితే, పునరుత్థానము జరుగకుంటే, మరి జరిగినది ఏమిటి?

**డా. ఆంటోని ఫ్లూ:** అతనితో నున్నవారికి కనిపించకుంటే అప్పుడది భౌతిక శరీరము అయియుండక పోవచ్చును.

**డా. గేరి హెబెర్మాస్:** అతినితో ఉన్నవారికి కనిపించలేదని ఎవరు చెప్పారు. నా ఉద్దేశం, వారందరూ వెలుగు చూసారు; క్రింద పడ్డారు; వారు స్వరమును విన్నారు.

**డా. ఆంటోని ఫ్లూ:** మనకు చెప్పబడినది అంతవరకే....

నన్నిలా చెప్పనివ్వండి. తాత్వికముగా, మీకు తెలిసినట్లుగా, వ్యతిరేకతలు, రెండు విషయాలు ఒకే సమయములో సరిగాను మరియు తప్పుగా ఉండలేవు, ఒకే సమయములో, ఒకే స్థలములో, ఒకే రీతిలో. వారు చూచినట్లుగా మనకు చెప్పబడుతున్నది కానీ వారు చూడనట్లుగా మనకు చెప్పబడుటలేదు. భౌతిక శరీరమే అక్కడ నిలువబడి యుండవచ్చు. అక్కడే శరీరము లేదని మనకు చెప్పబడుటలేదు. వాక్యంలో ఎక్కడా అక్కడ శరీరము కనిపించలేదని వ్రాయబడలేదు. దాని తర్వాత ఫిలిప్పీ 3లో పౌలు అతని శరీరమని వ్రాస్తున్నాడు. మనకున్న ఒకేఒక్క సంచారము పౌలుదే , అవునా? అతని తోటివారి సమాచారం లేదు.

**డా. ఆంటోని ఫ్లూ:** అవును.

**డా. గేరి హెబెర్మాస్:** మనకు పౌలు సమాచారమే ఉంది మరియు పౌలు అది భౌతిక శరీరమని భావిస్తున్నాడు. కనుక చివరికి, ఇక్కడ ఒక సమస్య ఉన్నది. మనకున్న నాలుగు సత్యములలో ఒకటి: పౌలు తాను పునరుత్థానుడైన యేసును చూచానని విశ్వసిస్తున్నాడు. ఇది భ్రాంతి కానట్లయితే మరి మనమెక్కడికి వెళతాము?

**డా. ఆంటోని ఫ్లూ:** కాని సువార్తలలో నున్న వారందరూ చూచినది పునరుత్థానుడైన క్రీస్తుని అని అనుకుంటూ ఉండవచ్చు, మీకు తెలుసా. ఇతరులతో పోల్చినప్పుడు కేవలము కొందరికి మాత్రమే ఆయన శరీరము నిజమైనదా లేదా అని తాకి లేక ముట్టుకుని చూడాలన్న ఆలోచన వచ్చింది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది, ఇక్కడే ఆగి తిరిగి వచ్చినప్పుడు చిన్న సమూహము ఎవరనేది చర్చించుకుందాము. మేము చెబుతున్న ఇతరుల సంగతేమిటి. వారికి ఏమి జరిగింది? మేము కొద్దీ సమయములో వివరించనున్నాము.

విరామం

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది, మేము తిరిగి వచ్చాము. మనము డా. ఆంటోని ఫ్లూ, ప్రపంచములోని అనేకులా చేత తాత్విక నాస్థికుడుగా పరిగణించబడుతున్నాడు; మరియు డా. గేరి హెబెర్మాస్, ప్రసిద్ధ క్రైస్తవ తత్వవేత్త మరియు చరిత్రకారుడు, మరియు అనేకులచే యేసు క్రీస్తు పునరుత్తనమును గురించి గొప్పగా వివరించగలవాడని ఎంచబడుచున్నా వారితో మాట్లాడుతున్నాము. వారిద్దరూ ఇక్కడ ఉన్నారు. మరియు మనము నిజముగా యేసు మరణము జయించి లేచినాడా? అనే విషయమును చర్చిస్తున్నాము. ఆలాగైనట్లైతే, ఆయన లేచిన తరువాత కలిగియున్న శరీర మెలాంటిది? దానినే ఇప్పుడు మనము చర్చిస్తున్నాము. శిష్యులు చూచినది ఏమిటి? మరియు పౌలు గురించి కూడా మాట్లాడుకున్నాము. ఇంకా మనము పేతురును మాట్లాడాలి; తరువాత యాకోబు ఉన్నారు; తరువాత తోమా; తరువాత స్త్రీలు ఉన్నారు. చివరిగా అక్కడ వ్రాయబడిన వారందరూ ఉన్నారు. ఎక్కడనుండి ప్రారంభించాలని అనుకుంటున్నారు?

**డా. గేరి హెబెర్మాస్:** మంచిది, మత్తయి సువార్తలో స్త్రీలు ఆయనను తాకినట్లుగా ఆయన చెబుతున్నాడు; యోహాను సువార్తలో మరియా మాత్రమే ఆయన తాకింది; మరియు చివరికి తోమా ఆయనను చాదగలిగినంత దగ్గరగా చూశాడని తరువాత, ఇగ్నేసియసు తాకినాడని చెబుతున్నాడు. నేనదే ప్రశ్నను అడుగుతున్నాను: శిష్యులు భ్రాంతిని పొందారని చెప్పడము సరైనదేనా లేక వారు యేసువాలె ఉన్న వారెవరినైనా చూచారా? ఇక్కడ భ్రాంతి సిద్ధాంతము మరలా వచ్చింది.

**డా. ఆంటోని ఫ్లూ:** మంచిది, నిర్ణీత ఆకారంగా పరిగణింపబడే ఆలోచనలు చాలా ఉన్నవి; కాని అవి చాలా స్వల్పమైన ఆలోచనలు.

**డా. గేరి హెబెర్మాస్:** సమయమును మరియు స్థలమును ఆక్రమించడానికి ఎవరినానినా ఎన్ని సారులు మీరు ముట్టుకుని చూడవలసి వస్తుంది?

**డా. ఆంటోని ఫ్లూ:** చాలా సార్లు అవసరంలేదు.

**డా. గేరి హెబెర్మాస్:** ఒక్కసారి చూస్తారు, సరేనా?

**డా. ఆంటోని ఫ్లూ:** ఓహ్, అవును. కాని ఇక్కడి విషయమేమంటే, పునరుత్తానుడైన యేసును చూచామని చెబుతున్న వారిలో కొందరు వారు చూచినది యేసునా కాదా అని పరీక్షించి చూచినట్లుగా చెబుతున్నవారి సంగతేమిటి.

**డా. గేరి హెబెర్మాస్:** అవును నిజమే, ఇప్పుడు, యేసును ఎవరైనా ఒకరు తాకి చూడనవసరము లేదనుకుంటా.

**డా. ఆంటోని ఫ్లూ:** ఓహ్. కాదు.

**డా. గేరి హెబెర్మాస్:** మీరీ గదిలో నాతో పాటుగా బౌతికంగా ఉండవచ్చు కాని నేను మిమ్మును తాకక పోవచ్చును.

**డా. ఆంటోని ఫ్లూ:** ఓహ్, అవును.

**డా. గేరి హెబెర్మాస్:** కనుక, యేసును స్త్రీలు తాకినట్లుగా చూస్తున్నాము; మరియు యేసును తాకింది; మరలా మీరు సువార్తలను గమనిస్తే తోమాను తాకి చూడమని చెప్పినట్లుగా చూస్తాము. కాని పౌలుగారి మాటలలో కూడా చూస్తే, మనదగ్గర ఫిలిప్పీ 3 ఉన్నది. పౌలు తాను పునరుత్థానుడైన యేసును చూచానని భావించుకుంటే అది పౌలు యొక్క వివరణ. కనుక నాకిదెలా అనిపిస్తుందంటే, మరలా, రెండువైపుల లాగుతున్న అస్థిరమైన స్థితి కనబడుతుంది. శిష్యులదగ్గర, భ్రాంతి జరిగినదనైనా చెప్పగలము ఎందుకంటే వారు ఒకదానిని చూచామని నమ్ముతున్నారు. కెంట్ చెబుతున్నది హెబెర్మాస్ అంశములను నేను సత్యములని నమ్ముతాను కాని దానిలో భ్రాంతి ఉన్నదంటున్నాడు. మీరింకా శిష్యులకు భ్రాంతి కలిగినదంటే ఒప్పుకుంటారా?

**డా. ఆంటోని ఫ్లూ:** దానికి ఏ పేరు సరిపోతుందో నాకు తెలియదు. నాకేమనిపిస్తుందటే చూడగలిగినది అక్కడ వారికేమైనా కనిపించిందా, భ్రాంతియా లేక ఇంకేమిటి, మీరన్నట్లుగా భ్రాంతి లేక దర్శనము లేక మరొకటి అయుండకపోవచ్చు అనేదే ముఖ్యమైన విషయము. అక్కడ చూడగలిగినది ఏదైనా ఉన్నదా అనేది ముఖ్యమైన విషయము. అయితే దానికి గల సాక్ష్యములు చాలా బలహీనమైనవని అనుకుంటున్నాను.

**డా. గేరి హెబెర్మాస్:** పౌలు మరియు ఇతరులు తాము పునరుత్థానుడైన యేసును చూశామని విశ్వసిస్తున్న అనుభవములు కలిగియున్నారని శిష్యులు చెబుతున్నారు, అవునా?

**డా. ఆంటోని ఫ్లూ:** అవును.

**డా. గేరి హెబెర్మాస్:** కాళీగా ఉన్న సమాధి ఉన్నది. కనుక బౌతికంగా ఏదో ఒకటి జరుగుతున్నది. కొన్ని వచన భాగములలోనే వారు యేసును తాకి నట్లుగా చెబుతున్నవి. ఇవన్నియూ వారు చూచింది భౌతిక శరీరమని తెలియచేస్తున్నాయి. ఆయన వ్యక్తి అనివారికి తెలుసు. వారాయనతో మూడున్నర సంవత్సరాలున్నారు. వారి ప్రాణ మిత్రుడు. కొందరికైతే ఆయన వారి బంధువు: ఆయన వారి సహోదరుడు; వారి కుమారుడు. ఇక్కడ నుండి మరెక్కడికి మనము వెళ్లగలము? మీరింకా భ్రాంతిని వివరించాలి, అవునా?

**డా. ఆంటోని ఫ్లూ:** ఉదాహరణకు, వారు అతనితో కలిసి పునరుత్థానుడైన క్రీస్తు అని గురుతుపట్టకుండానే కొంత దూరము నడిచి వెళ్లినట్లుగా చెబుతున్నారు.

**డా. గేరి హెబెర్మాస్:** ఇది మంచి విషయము మరియు నేను 15 సంవత్సరాల మునుపు మిమ్మును చూచాను కాని నిన్న హోటలులో మిమ్మును చూడగానే నేను గుర్తుపట్టాను. కాని ఈ 15 సంవత్సరములలో అనేకమైన మార్పులు అనేక మార్పులు నాలో చోటుచేసుకున్నాయి. నా ఉద్దేశము, పునరుత్తాన శరీరములో తప్పకుండా చిన్న చిన్న మార్పులు ఉంటాయి- అవేమని నేననుకుంటున్నా నంటే - నీకు కావలసినవి అవే. మీకు తెలుసా మీరెవరినైనా చూచినప్పుడు మరలా అతనిని చూచి అది నీవేనా? అంటారు. అయితే పౌలు చెబుతున్న విషయాలలోని సత్యమేమంటే "మహిమ శరీరము". అది నిజమైన శరీర మనుకుంటున్నాను, మరియు అది సమయాన్ని స్థలాన్ని ఆక్రమిస్తుంది మరియు తాకగలిగినట్లుగా ఉంటుంది. కాని దానిలో మార్పు ఉన్నది. కనుక ఆ వచనాలు ఆయన చూడటానికి కొద్దిగా భిన్నముగా ఉన్నావంటారని నా ఉద్దేశము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** నేనొక విషయమును చెప్పమంటారా, యేసు క్రీస్తు నివసించిన కాలములోనే ఒక సందేహకుడు ఉన్నాడు, ఆయన చాలా కఠిన సందేహాత్మకుడు, ఆయన సహోదరుడే ఆయన ఒకసారి హేళనగా అతడు యెరూషలేముకు వెళ్లి చెంపబడుట మంచిది అని చెప్పిన సంగతిని గురించిన సత్యము ఎంతో ఆసక్తికరంగా అనిపిస్తుంది అనుకుంటాను. అయితే అనుకొనని రీతిగా అదేవ్యక్తి యెరూషలేములోని సంఘములో ముఖ్యుడుగా మార్చబడుతున్నాడు. ఇప్పుడు, యేసు జీవించినంతకాలము ఇతడు ఆయనను విశ్వసించలేదు. యాకోబుకు ఏమైయుంటుంది, టోనీ?

**డా. ఆంటోని ఫ్లూ:** నాకు తెలియదు. నేనెందుకు దానిని తెలుసుకోవాలి? యెరూషలేములో ఎప్పుడు జరిగిందో ఏమి జరిగిందో తెలియని విషయాన్ని ఎవరైనా ఎందుకు తెలుసుకోవాలనుకుంటారు?

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఇదెలా ఉందంటే నా ఉద్దేశ ప్రకారము కోర్టులోనికి వెళ్లి హెబెర్మాస్ గారితో చెబుతూ, "మీరు చూచిపించిన పది సాక్ష్యములు తప్ప మారేవీలేవు, హెబెర్మాస్!"

**డా. ఆంటోని ఫ్లూ:** ఓహ్, లేదు. అతనిదగ్గర అనేకము ఉన్నవనుకుంటాను. నా ఉద్దేశములో కొందరు ప్రజలు అక్కడ ఏదో ఉన్నట్లుగా చూచినట్లుగా మరియు అది నిజముగా ఉన్నదా అని తెలుసుకోడానికి కొన్ని ప్రయత్నాలు చేసినట్లుగా చెప్పినవారు ఉన్నారు. ఇలా పునరుత్తానుడైన వానిని చూడటానికి ఉత్సుకత కనుపరచి వారిలో ఒకరుగా తోమాను మనము గమనింస్తున్నాము....

**డా. గేరి హెబెర్మాస్:** మీకతనంటే ఇష్టము, అవును కదా.

**డా. ఆంటోని ఫ్లూ:** అవును, నిజమే, ఎందుకంటే కొంచము సందేహించే మనస్తత్వము కలిగిన వారెవరైనా చేసే విధముగానే అతనెక్కడ ప్రవర్తిస్తున్నాడు.

**డా. గేరి హెబెర్మాస్:** ఇక యోహాను చెప్పేవాటిని గమనిస్తే, పునరుత్తాన సాక్ష్యములను గురించి ఆయన చెబుతున్న వాటికి ఉన్న భిన్న వివరణలలో ఇది ఒక భాగము. మరలా కొందరు స్త్రీలు కూడా ఉన్నారు. తరువాత ఒక్కతే స్త్రీగా, మగ్దలేనే మరియ ఉన్నది. మరియు కొందరు పురుషులు ఉన్నారు. తరువాత ఒక్కడుగా యాకోబు

ఉన్నాడు ఇతని గురించి 1 కొరింథీ 15:7 లో పౌలు యాకోబును గురించిన సాక్ష్యమిస్తున్నాడు. ఇప్పుడు యాకోబు సందేహాత్మకుడు యెంతమాత్రమూ కాదు. ఆయన యేసును చూచానని నమ్ముతున్నాడు. తరువాత పౌలు ఉన్నాడు. మరియు కాళీగా ఉన్న సమాధి ఉంది.

ఇప్పుడు మీదగ్గర ఒక రుజువు తరువాత మరొక రుజువు తరువాత మరొక రుజువు ఉంది. అందుకే క్రైస్తవులు మాకు కావలసినన్ని రుజువులు ఉన్నవి అని చెబుతున్నారు. మరియు సందేహాత్మకులు చెబుతున్న అదే సమయములో, "మంచిది, దీని సంగతేమిటి?" మీరంటారు, "అయితే పౌలు సంగతేమిటి? యాకోబు సంగతేమిటి?" రుజువులు అనేక పరిస్థితులలోనుండి వస్తున్నాయి. మరియు మీకు తెలుసా, ఒక చరిత్రకారునిలా, ఒక చరిత్రకారునికి కావలసినది అదే. ఒక చరిత్రకారునికి భిన్న రీతులలో నుండి రుజువులు అవసరమౌతుంటాయి: శత్రువులనుండి, విశ్వాసుల నుండి, మనకు సందేహాత్మకులుగా నున్న ఇద్దరు శత్రువుల సాక్ష్యము ఉన్నది. యూదులు సమాధి కాళీగా ఉన్నదని ఒప్పుకున్నారు. మంచి సాక్ష్యులుగా పరిగణింపబడని స్త్రీలు యేసును సమాధి దగ్గర చూచారు మరియు పట్టుకొనుటను గురించి చూస్తాము. నా ఉద్దేశము ఇక్కడ చాలా సమాచారమున్నది, మరియు ఇందుకే క్రైస్తవులు క్రైస్తవులుగా ఉన్నారని నా ఆలోచన, ఎందుకంటే క్రైస్తవ విశ్వాసములోని ప్రధాన అంశము ఇదే.

**డా. ఆంటోని ఫ్లూ:** మంచిది, నీకు మునుపు ఉన్న విశ్వాసాల ఆధారంగానే ఇప్పుడు జరుగుతున్న వాటిని మీరు అర్థము చేసుకుంటారని నేను ముందుగానే చెప్పిన విషయాన్నిక్కడ గుర్తుచేసుకోవడము చాలా అవసరమని నేననుకుంటున్నాను. మీ మునుపటి విశ్వాసము యూదా మాత విశ్వాసమైతే, మెస్సయ్య రాకను గురించిన విశ్వాసము మరియు ఇలా మస్సయ్యా ఆస్తిక ఆచారములోని విషయాలను నమ్మడము, ఇలాంటి విషయములన్ని మీకు నిజముగా అనిపిస్తుంటాయని నాకనిపిస్తుంది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** కాని మిగిలిన వారందిరిని ఒప్పించలేనటువంటి విషయమేమంటే ఆయన తానే దేవుని కుమారుడనని చెప్పుకొనుట. ఇప్పుడు, కెంట్ తన పోస్తకములో, పౌలు నూతన నిబంధనలో తన వ్రాతలలో ఎక్కడా యేసు దేవుడు అన్న విషయాన్ని చెప్పలేదు అంటున్నాడు. నేను హెబెర్మాస్ను సవాలు చేస్తున్నాను. విమర్శకుల మాటమంటే, మీకు తెలుసా, "యేసు తాను దేవుడనని ఎక్కడ చెప్పుకున్నాడో చూపించండి" మీదగ్గర ఐదు ముఖ్య వాఖ్య భాగములు కలవు వాటన్నిటిలో యేసు తాను దేవుని కుమారుడనని మరియు మనుష్య కుమారుడనని చెప్పుకున్న ఐదు ముఖ్య వాక్య భాగములు కలవు. మీరా దారిలో వెళ్ళడానికి ఇష్టపడుతున్నారా?

**డా. గేరి హెబెర్మాస్:** అవును మనదగ్గరా రెండూ ఉన్నవనుకుంటా. పౌలు యేసును దేవుని కుమారునిగా విశ్వసించి నట్లుగా మనదగ్గర స్పష్టమైన సమాచారముంది అనుకుంటాను. కాని ఇక్కడ మనకు ఉన్న సమాచారం పౌలునకు ముందున్న కాలములోనిది. నేడున్న అతిపెద్ద ప్రశ్నేమిటంటే యేసు తానే మెస్సయ్యనని స్వయముగా ఎలా చెప్పగలిగాడు, లేక నేడు పశ్చిమ దేశములలో అంటునట్లుగా, ఆయన తనను తాను ఎవరని అనుకుంటున్నాడు? అయితే ఇక్కడ విమర్శకులు చెప్పేదేమంటే, వారు పౌలు వ్రాతలను నమ్మినంతగా సువార్తలను విశ్వసించరు, ఇది మేము మునుపే అనేకసార్లు చెప్పాము. పౌలు సాక్ష్యమే ఉత్తమమైనది, కాని వారు సువార్తలలోని ఒక వాఖ్య భాగమును కూడా విమర్శకుల నియమాలను పాటించినట్లుగా చెబుతారు. అటువంటి వాక్యభాగములలో యేసు తాను

దేవుని కుమారుడనని లేక మనుష్య కుమారుడనని చెప్పుకున్న వచనాలు కలవు. ఇక్కడ నేను దానికి అనుకరణగా ఒక విషయాన్ని నేను చెబుతాను, "మనుష్య కుమారుడు" అనేది యేసు తన కొరకు చెప్పుకున్న పేరులలో ప్రధానమైనది, అయితే ఈ పేరు మాత్రము దానియేలు 7:13-14 వచనముల నుండి తీసుకో బడినది. ఆయన ప్రధాన యాజకుల ముందు నిలువబడినప్పుడు కశ్చితముగా దానియేలు 7:13-14 వ్రాయడనట్లుగానే పలుకుతున్నాడు. ఇప్పుడు ఇక్కడొక ఉదాహరణ ఉన్నది. ఆయన చనిపోడానికి మీకొక కారణము అవసరము. రోమీయులైనవారు యెందుకు వారు చేసినట్లు చేశారు? యూదులు రోమీయులు ఆలాగున చేయునట్లుగా ఎందుకు ప్రవర్తించారు? మార్కు 14:61-64 లో ప్రధాన యాజకుడు అంటున్నది, "పరమాత్ముని కుమారుడవైన క్రీస్తువు నీవేనా?" ఇప్పుడు, గమనించండి, ప్రశ్నే ఏమిటి, "నీవు దేవుని కుమారుడవా?" యేసు దానికి గ్రీకులో జవాబిస్తూ 'ఇగో యైమి' అన్నాడు. ఆయన మొదటి మాట యేమంటే, 'అవును నేనే'. రెండవదిగా ఆయన దేవుని కుమారుడవా అన్న ప్రశ్నను మనుష్య కుమారుడన్న సమాధానముగా మార్చుచున్నాడు. ఆయనన్నది, "మీరు మనుష్యకుమారుడు సర్వశక్తిమంతుని కుడిపార్శ్వమున కూర్చుండుటయు, ఆకాశమేఘారూఢుడై వచ్చుటయు చూచెదరని చెప్పెను."
అప్పుడు ప్రధాన యాజకుడు దానికి వెంటనే, "ఓహ్ లేదు. నీవు మనుష్య కుమారుడు అంటున్నావు, నేనడిగినది దేవుని కుమారుడవా అనాల్సింది.... " లేదు. యేసు ఎప్పుడైతే "మనుష్య కుమారుడు" అన్నాడో వెంటనే అతనికి అర్థమయినది, ఆయన దేవుడుగా ప్రకటించుకున్నాడని. ఇక్కడ మరొక విషయము, అక్కడి మాటలో, "ఆకాశమేఘారూఢుడై వచ్చుట" అనే మాట లేఖనములో డజను పర్యాయములకంటే ఎక్కువసార్లు కనబడుతుంది మరియు అది అన్నిసార్లు దేవుని గురించే వాడబడినది. కనుక యేసు అక్కడ "అవును నేనే" దేవుని కుమారుడును అంటున్నాడు. ఆయనన్నది, "నేనే మనుష్య కుమారుడును మరియు నేను తీర్పు తీర్చుటకు రానున్నాను". ఆ సమయములో ప్రాధాన యాజకుడు అంటున్నాడు, "మనకు ఇక సాక్షులతో పని యేమి? ఈ దేవదూషణ మీరు విన్నారు కారా;" ఇది దేవదూషణ అంటున్నాడు. కనుక, ఇక్కడ ఒక సాక్ష్యము లభించింది.
మీదగ్గర Q మాటలుగా చెప్పబడేవి ఉన్నవి, అవి మత్తయి మరియు లూకా సువార్తలో కలవు కానీ మార్కు సువార్తలో లేవు. మీరు వాటిని ఎలా పిలిచినప్పటికీ అవి సువార్తలలోనే ఉన్నవి. ఆ లఖన భాగములలో ఒకటి మత్తయి 11:27 అదే మనము లూకాలో చూస్తాము, [లూకా 10:22] అక్కడ యేసు, "తండ్రిగాక యెవడును కుమారుని ఎరుగడు; కుమారుడు గాకను, కుమారు డెవనికి ఆయనను బయలుపరచ నుద్దేశిం చునో వాడు గాకను మరి ఎవడును తండ్రిని ఎరుగడు." మార్కు 13:32, ఆయన మనుష్య కుమారుడనని చెబుతున్నాడు. దీనిని వివరించడానికి విమర్శకులకు అలవికాకపోవుటకు కారణము, మరలా, అవమానము కలిగించు నియమముగా చరిత్రకారులు పిలుస్తున్న విషయమిది. యేసు అంటున్నాడు, "ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి తప్ప ఏ మనుష్యుడైనను, కుమారుడైనను ఎరుగరు."
ఇప్పుడు మీరు మనుష్య కుమారునిగా చెప్పుకుంటున్నట్లైయితే, మీకు ఆ సమయము తెలియదని ఎలా అంటారు? ఇదెంతో అవమానకరం. ఒక బ్రిటీషు వేదాంతి చెప్పినట్లుగా, "యేసు తాను మనుష్యకుమారుడనని చెప్పుకున్నట్లుగా సంఘము చెప్పడానికి ప్రయత్నిస్తున్నట్లైతే, మంచిది ఆయననది చెప్పనివ్వండి. ఆయన రాకడ సమయము

తెలియదనేది పెద్ద సమస్యగా చేయకండి". కాని ఆ లేఖన భాగములో ఆయన తనను తాను మనుష్య కుమారుడని చెప్పుకుంటున్నాడు.

కనుక యేసు తనకు తాను దేవుడను అనుకొనుటకు ఆస్కారమిచ్చే కొన్ని సందర్భములివి. మరియు పౌలు స్పష్టముగా యేసు దేవుడు అంటున్నాడు. ఆయన కొన్ని సమయములలో దేవుడుగా పిలుచుచున్నాడు ఆయనకు నచ్చిన రెండు పేరులు ప్రభువు మరియు క్రీస్తు. మరియు నేను త్వరగా వివరిస్తాను, ప్రభువు, సెప్ట్యూజెంట్ లో, పాతనిబంధన గ్రీకు తర్జుమాలో, ప్రభువు అని యెహోవాకు తర్జుమాగా వాడారు. కనుక పౌలు, సెప్ట్యూజెంట్ లోని పదమును తీసుకుని ఆయన యేసును పదే పదే "ప్రభువు" అని పిలుస్తున్నాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మన సమయము అయిపోతుంది. దీనిని ముగించండి మరియు మనమిప్పుటవరకు చర్చించిన అన్ని విషయాలపై వివరణ యివ్వడానికి తరువాత భాగములో మనము టోనీని పిలువనున్నాము. ఒక సందేహాత్మకుని ప్రేరేపించుటకు సరిపోయే రుజువులేనా? సరే? దీనిని ముగించండి మనమిప్పుడు చర్చిస్తున్న అంశము, నా ఉద్దేశము "దేవుని కుమారుడు" "మనుష్య కుమారుడు", అక్కడ మరలా మీరు పునరుత్థానమును ఉన్నది, దీనితో ఆ రెంటిని చేర్చితే, తెలిసేది ఏమిటి?

**డా. గేరి హెబెర్మాస్:** మంచిది, అవును. యేసు తనను తాను దేవుని కుమారుడనని చెప్పిన వచనాలలో విమర్శకులు సహితము అభినందిస్తున్న ఆధారపూరిత వచనాలు మీయొద్ద ఉన్నవనుకుంటున్నాను. తాను మనుష్య కుమారుడనని చెప్పిన ఆధారపూరిత వచనాలు కూడా ఉన్నవి. పౌలు మొట్టమొదటి సాక్ష్యములో, ఆయన యేసును దేవుని కుమారుడుగా పిలుస్తున్నాడు, ఆయనను ప్రభువని అంటున్నాడు, ఆయనను క్రీస్తని సంబోధిస్తున్నాడు. మరొక విషయము, రోమీయులకు 1:3-4 పౌలు వీటన్నిటినీ పునరుత్థానము నిరూపిస్తున్నదంటున్నాడు. కనుక ఒక నిమిషం ముందు మీరు చెప్పిన విషయము ఇదే. అవును. నూతన నిబంధనలో యేసు తానెవరని అనుకుంటున్నాడో దానికి దేవుడిచ్చిన అంగీకారమే పునరుత్తనము. ఇప్పుడు, నా ఉద్దేశము, మన 1985 వాదనలో, టోనీ చెప్పిన విషయము యేసు మరణము జయించి లేచియుంటే ఆయన అబ్రాహాము, ఇస్సాకు, యాఇశ్రాయేలుల దేవుడనుటకు ఇదే గొప్ప ఆధారము.  ఇది గొప్ప మాటకు తీసిపోనిది. నిజముగా, ఆయన పునరుత్తనమును విశ్వసించలేదు, కాని నేనంటున్నాను, పునరుత్తనము జరిగియుంటే, అందుకే ప్రజలు యేసును దేవుని కుమారుడు అనుకుంటున్నారు ఎందుకంటే దేవుడు మాత్రమే, ప్రజల ఆలోచన, దేవుడు మాత్రమే మృతులను లేపగలడు మరియు ఆయన యేసును లేపినట్లైతే ఆయన తప్పుడు బోధకుడు కాదు. ఆయన తనగురించి చెప్పినది తప్పక నిజమే.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది, మనమిక్కడ ఆపనై యున్నాము. మరియు మేము మరుసటి కార్యక్రమములో చెప్పనున్నాము. ఒక సందేహాత్మకుని ప్రేరేపించగల విషయమేమిటనే విషయమును మేము చర్చించనున్నాము, మరొక మాటలో రుజువులు ఎక్కడ ఒకదానిపై ఒకటి ఒకదానిపై ఒకటి పేర్చబడుతున్నవి, యేసును ఎందుకు మీరు విశ్వసించాలి?మంచిది? మేము వచ్చే కార్యక్రమములో వాటిని మాట్లాడనున్నాము.

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, టన్నెస్సీ37414

మా వెబ్ సైట్: JAshow.org